



DD9 వార్త
తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com

సంపుటి : 01 సంచిక : 141 బుధవారం, 07, 2026, పేజీలు - 06 వెల : 3/-

## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ మొదలైన
# చలి పంజా

**హైదరాబాద్, జనవరి 06:** తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ ముఖ్య గమనికను జారీ చేసింది. గత కొద్ది రోజులుగా కాస్త తగ్గుముఖం పట్టిన చలి తీవ్రత మళ్లీ పుంజుకోనుంది. సోమవారం నుంచి సుమారు వారం రోజుల పాటు ఉష్ణో గ్రతలు గణనీయంగా పడిపోయే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తు న్నారు. ముఖ్యంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయే ఛాన్స్ ఉండటంతో జనం అప్రమ త్తంగా ఉండాలని సూచిస్తున్నారు. తెలంగా ణలో చలి గాలుల ముప్పు: తెలంగాణలో రానున్న వారం రోజులు రాత్రి వేళల్లో చలి విపరీతంగా ఉండబోతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో 'కోల్డ్ వేవ్ల పరిస్థితులు ఏర్పడవచ్చు. పగటిపూట ఎండ ఉన్నప్పటికీ, ఉష్ణోగ్రతలు 25-26 డిగ్రీలకే పరిమితం అవుతాయి.



# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

### శ్వాసకోస సంబంధ సమస్యలతో చేరిక

**న్యూఢిల్లీ,అక్టోబర్ 6 :**కాంగ్రెస్ పార్లమెం టరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. సోనియాగాంధీ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెను వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం.. సోనియా గాంధీకి సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య మిగతా2లో...

## 10 నుంచి 16 వరకు
# సంక్రాంతి సెలవులు

- తెలంగాణ ప్రభుత్వం ప్రకటన




**హైదరాబాద్,అక్టోబర్ 6:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవు లు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం మిగతా2లో...

## ఎలక్ట్రిక్ వాహనాలకు
# ప్రత్యేక ప్రోత్సాహకాలు

- ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు
- అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్,అక్టోబర్ 6 :** ఈవి వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను కోరామని అన్నారు. ఎంఎన్ సి కంపెనీలు ఈవి వాహనాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టిసి బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్ లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో మిగతా2లో...

## కేసీఆర్ చెప్పు ధూళికి కూడా
# సరితూగని రేవంత్

- తెలంగాణ తెచ్చిన మొనగాడు కెసిఆర్
- రేవంత్ మాత్రం రియల్ బ్రోకర్
- సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్



**జనగామ,అక్టోబర్ 6 :** సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. అలాంటి మొనగాడిని సవాలు చేస్తున్న రేవంత్ రెడ్డి అనేటోడు ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. మిగతా2లో...




## అశాస్త్రీయంగా
# జిల్లాల ఏర్పాటు

- అసెంబ్లీలో చర్చించి సరిచేస్తామన్న పొంగులేటి

**హైదరాబాద్,6 :** తెలంగాణలో గత ప్రభు త్వం జిల్లాలు, మండలాలను అశాస్త్రీయ ంగా, అసంబద్ధంగా రూపొందించిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దీనిని సవరించాల్సి ఉందన్నారు. అసెంబ్లీ లో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడుతూ..మ్యాజిక్ ఫిగర్ కోసమే రాష్ట్రంలో మండలాలు మిగతా2లో...

## 2047 నాటికల్లా
# 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

- అందుకు అనుగుణంగా పెట్టుబడులకు ప్రోత్సాహం
- మండలిలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,అక్టోబర్ 6 :** తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శాసనమండలిలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులకు సులువుగా ఉండే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని తీసుకొచ్చా మన్నారు. తెలంగాణ రైజింగ్ సదస్సులో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఈనెల 19న మరోసారి వరల్డ్ ఎకనమిక్ సమిట్‌కు వెళుతున్నామని, భారీగా పెట్టుబడులు తీసుకొస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. హ్యూసెంట్రియో, సిస్ట్రా ఐటీ సంస్థల ద్వారా వెయ్యి చొప్పున ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. జాబ్ క్యాలెండర్ విషయంలో మిగతా2లో...



## సింగరేణిలో త్వరలో
# క్యాథ్ ల్యాబ్: భట్టి

**హైదరాబాద్,అక్టోబర్ 6 :** సింగరేణి కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ ల్యాబ్ ప్రారంభిస్తామని చెప్పారు. సింగరేణిపై శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. 32మ ంది వైద్యుల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం. త్వరలో భర్తీ చేస్తాం. 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక పక్రియ జరుగుతోంది. సింగరేణి ఆస్పత్రుల్లో మార్చి నాటికి వైద్యులు, మిగతా2లో...


## బ్లో ఔట్ వద్ద అదుపులో
# మంటలు

- 95శాతం అదుపులో ఉన్నట్లు వెల్లడి
- నిరంతరం నీటిని చిమ్మే ప్రయత్నం
- అదుపులోకి రావడానికి మరో ఐదురోజులు

ఓఎన్‌జిసి అధికారుల వెల్లడి



**అంబేద్కర్ కోనసీమ,అక్టోబర్ 6 :** ఇరుసు మండ బ్లోఔట్‌లో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకు వచ్చేందుకు ఓఎన్‌జీసీ సిబ్బంది శాయశక్తుల కృషి చేస్తున్నారు. దీనిపై డీప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నిర్వహిస్తున్న మోరి - 5 వెల్ ఫీల్డ్‌పై ఓఎన్‌జీసీ తాజాగా ప్రకటన విడుదల మిగతా2లో...



## తీవ్రం అవుతున్న పిచ్చికుక్కల బెడద

- భైంసాలో ఒక్కరోజే

### 50 మందిపై దాడి

**నిర్మల్, 6 :** కుక్కల స్వైర విహార ంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. అవి దాడి చేసినప్పుడు హడావిడి చేస్తున్న అధికారులు తరవాత మరిచి పోతు న్నారు. గ్రామం నుంచి పట్టణం వరకు కుక్కల బెడద తీవ్రం అవుతు న్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తాజా నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఓ పిచ్చి కుక్క బీభత్సం

## వరంగల్ కోట భూ ఆక్రమణలు
# తొలగించండి

- కోట తెలంగాణ వారసత్వ సంపద
- సిఎం రేవంత్‌రెడ్డికు కిషన్ రెడ్డి లేఖ



**న్యూఢిల్లీ,అక్టోబర్ 6 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవిగా గుర్తించాలని సూచించారు. కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కోట భూముల్లోని ఆక్రమణదారులను తొలగించ డం గురించి ఈ లేఖలో ప్రస్తావించారు. దాదాపు 250 సంవత్సరాలపాటు కాకతీ యుల రాజధానిగా కీర్తిగడించి ఘనమైన చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైభవంతో అలరారిన ఓరుగల్లు పట్టణం.. తెలంగాణ వారసత్వ సంపదకు మిగతా2లో...

# బ్లో ఔట్ వద్ద అదుపులో మంటలు

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. న్యూఢిల్లీకి చెందిన డైరెక్టర్ విక్రమ్ సక్సెనాతో సహా ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ సీనియర్ మేనేజ్‌మెంట్, క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్ నిపుణులతో కలిసి ఈ మంటలను నియంత్రించేందుకు కార్యాచరణ చేపట్టినట్లు వివరించింది. అధిక సామర్థ్యం ఉన్న వాటర్ పంపులను వినియోగించి.. సమీపంలోని నీటిపారుదల వనరుల నుండి తాత్కాలిక కాలువను రూపొందించడానికి పనులు చేపట్టినట్లు తెలిపింది. అందుకోసం సమగ్ర బ్లో అవుట్ నియంత్రణ ప్రణాళికను ఖరారు చేసినట్లు పేర్కొంది. అగ్నికీలల తీవ్రతను తగ్గించేందుకు నిపుణుల బృందం పని చేస్తోందని తెలిపింది. 600 మీటర్ల వ్యాసార్ధంలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి గాలి నాణ్యత, శబ్ద స్థాయిలను బృందం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని ఓఎన్‌జీసీ వెల్లడించింది. ఇంకోవైపు ఈ మంటలను గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని మళ్లించి మంటలను అదుపుచేస్తున్నారు. రాజమండ్రి, నర్సాపురంలోని ఓఎన్‌జీసీ బృందాలు రంగంలోకి దిగాయి. బావిలో నుంచి ఒత్తిడి తగ్గించేందుకు తమ వంతు ప్రయత్నాలను ఓఎన్‌జీసీ బృందం ముమ్మరం చేసింది. ఎగసిపడుతున్న అగ్నికీలలు కొంత మేర తగ్గాయని అధికారులు వివరిస్తున్నారు. మరోవైపు న్యూఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం.. బ్లోఔట్ ప్రదేశానికి చేరుకుని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాతే.. ఈ ఘటన ఎలా జరిగింది? ఎవరు బాధ్యులనే అంశంపై చర్యలు చేపట్టనున్నారు. బ్లోఅవుట్ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఓఎన్జీసీ టెక్నికల్ డైరెక్టర్ విక్రమ్ సక్సేనా సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో బ్లోఅవుట్ కట్టడి చర్యలు, భద్రతా పరిస్థితులపై స్పష్టత ఇచ్చారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కోనసీమలోని గ్యాస్ బ్లోఅవుట్ మరో ఐదు రోజులు పాటు కొనసాగే అవకాశం ఉందన్నారు. అయితే ఇప్పటికే 95 శాతం బ్లోఅవుట్‌ను విజయవంతంగా కట్టడి చేశామని, మిగిలిన గ్యాస్‌ను క్యాపింగ్ చేసేందుకు మరికొంత సమయం పడుతుందన్నారు..అయితే, బ్లోఅవుట్ కొనసాగినా ఎలాంటి ప్రాణహాని, ప్రమాదం ఉండదని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని విక్రమ్ సక్సేనా తెలిపారు. గ్యాస్ లీక్ ప్రాంతంలో ప్రస్తుతం వాటర్ అంబ్రెల్లా భద్రతా విధానం అమలు చేస్తున్నామని, ఐదు వైపులా నిరంతరం నీరు చిమ్ముతూ మంటలు చెలరేగకుండా నియంత్రణ చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. భూభాగంలో మిగిలిన గ్యాస్‌ను పూర్తిగా నియంత్రించేందుకు రోజుకు అనేక టెక్నికల్ పరిశీలనలు, నిపుణుల సూచనలతో క్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇక, ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, ఒక్క ప్రాణి కూడా ప్రమాదానికి గురికాలేదని అధికారులు ధృవీకరించారు. బ్లోఅవుట్ కారణంగా కాలిపోయిన కొబ్బరి చెట్లు, దెబ్బతిన్న పంట భూములకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, మరో ఏడు రోజులు పాటు ఐదు వైపులా నీటిని చిమ్మే రక్షణ చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. బ్లోఅవుట్ పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు జిల్లా యంత్రాంగం, ఓఎన్జీసీ నిపుణులు, కేంద్ర,రాష్ట్ర విభాగాలు నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తాయని వెల్లడించారు. ప్రస్తుతం 95శాతం కట్టడి కావడంతో ప్రమాద తీవ్రత గణనీయంగా తగ్గిందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు అధికారులు.

# ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు. కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో 40శాతం మాత్రమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందని తెలిపారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం లేదని.. తెలంగాణలో 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలే నడుస్తున్నాయని వెల్లడించారు. పొల్యూషన్ తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి.. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ.. ప్రోత్సహించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని తెలిపారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని చెప్పారు. త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రమోట్ చేయాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. 'హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ చేయాలంటే.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి.. ఎలక్ట్రిక్, సోలార్ ప్యానెల్ తో నడిచే వాహనాలను ప్రోత్సహించాలి.. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలి.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి.. ఇవీ పాలసీని తీసుకుని వస్తున్నందుకు ధన్యవాదాలు' అని ఎమ్మెల్యే వెల్లడించారు.హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలంటే ఈవీలను వాడాలని చెప్పారు. వినియోగం పెరిగేందుకు పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలని.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈవీ పాలసీ తీసుకొస్తున్నందుకు ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగని రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితేనే రేవంత్ రెడ్డి ఆగమాగం అయితున్నడని, ఆయన అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అక్కడే గుండె ఆగి సస్తడని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటు వేసి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు. వరంగల్ జిల్లాలో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలిచారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడ్డా, ఒత్తిళ్లకు గురిచేసినా పార్టీ కోసం నిలబడ్డారని ప్రశంసించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు చెప్పారు. జనగామ ర్యాలీ చూస్తే 'కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు' అనిపించిందని అన్నారు. ప్రజలు గులాబీ జెండాను చూడగానే చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందని, కాళోజీ మాటలు గుర్తొచ్చాయని అన్నారు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అయితారా అని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డితో కలిశాడని విమర్శించారు. ఇక్కడి నిబద్ధత కలిగిన కార్యకర్తలు బీఆర్ఎస్ బలపర్చిన 150 మంది సర్పంచులను గెలిపించారని మెచ్చుకున్నారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి పుట్టిన గడ్డ ఇదని కేటీఆర్ కీర్తించారు. సీఎం రేవంత్‌రెడ్డిపైన, రాష్ట్ర ప్రభుత్వంపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి పాలన చేతగాక బీఆర్ఎస్ మీద నిందలు వేస్తున్నాడని ఆరోపించారు. ఏదో అడ్డిమారి గుడ్డిసూటిల సీఎం అయిన రేవంత్‌రెడ్డి.. మూడేళ్లు టైమ్‌పాస్ చేసిపోక అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి రైతులకు యూరియా ఇయ్య చేతగాదుగానీ.. అబద్దాలు అనర్గళంగా వస్తయని ఎద్దేవా చేశారు.'కేసీఆర్‌ను మల్ల మొలకెత్తనియ్యను' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి శపథం చేయడంపైనా కేటీఆర్ ్గ÷రైయ్యారు. 'నువ్వేంది కేసీఆర్‌ను మొలకెత్తనియ్యకపోయేది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు తెలంగాణను తొక్కిపట్టిందని, తెలంగాణను మొలకెత్తనివ్వమని విర్రవీగిందని, అసుంటి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను మొలిపించిన మొగోడు, మొనగాడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. రైతులకు యూరియా ఇవ్వడంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. సరిపడా యూరియా అందక రైతులు గోస పడుతున్నరని ఆవేదన వెలిబుచ్చారు. 'రేవంత్ పాలనలో యూరియా షాప్‌ల లేదు, యాప్‌ల లేదు' అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కొత్తగా కార్డు అంటూ కొత్త పాట అందుకున్నరని అన్నారు. 'రైతులకు యూరియా తెలివిలేక నాటకాలాడుతున్న దద్దమ్మలు ఈ కాంగ్రెసోళ్లు' అని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రైతులకు సరిపడా ఎరువులు అందాయని, ఎరువుల దుకాణాల ముందు రైతులు లైన్‌లలో నిలబడాల్సిన అసవరం రాలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టి రైతుల సమస్యలు తెలుసని, ఆయన రేవంత్‌రెడ్డిలా రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# ఎసిబికి చిక్కిన మరో లంచావతారం

## 50 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తాసిల్దార్



**కామారెడ్డి,అక్టోబర్ 6 :** కామారెడ్డి జిల్లాలో తహసీల్దార్ ఏసీబీ వలలో చిక్కాడు. రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. నాగిరెడ్డిపేట మండల తహసీల్దార్గా పనిచేస్తున్న యార్లగడ్డ శ్రీనివాస్ రావుతో పాటు లంచం తీసుకోవడంతో మద్యవర్తిగా వహించిన ప్రైవేట్ వ్యక్తి చినూరు అజయ్ అనే వ్యక్తిని పట్టుకున్నారు. మండలానికి చెందిన ఓ వ్యక్తి తన తండ్రి పేరుపై ఉన్న వ్యవసాయ భూమిని తన పేరు మీద బదిలీ చేయాలని కోరగా అందుకు లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ నేతృత్వంలో సిబ్బంది కార్యాలయంపై మాటు వేసి తహసీల్దార్ లంచం తీసుకుంటుండగా దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇద్దరిని నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# హైకోర్టును ఆశ్రయించిన రకుల్ సోదరుడు

**హైదరాబాద్,అక్టోబర్ 6 :** ప్రముఖ నటి సోదరుడు అమన్ ప్రీత్‌సింగ్ హైకోర్టును ఆశ్రయించాడు. మాసబ్ ట్యాంక్ పోలీసు స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని పిటిషన్ వేశాడు. డ్రగ్స్ కేసులో అమన్‌ప్రీత్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మాదకద్రవ్యాల విక్రేతల నుంచి డ్రగ్స్‌ను కొనుగోలు చేసినట్లు కేసు నమోదైంది. అప్పటి నుంచి అమన్ పరారీలో ఉన్నాడు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టులో పిటిషన్ వేశాడు. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 9వ తేదీకి వాయిదా వేసింది.



# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో నెలకొన్న తీవ్ర వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఈ అనారోగ్యం ఏర్పడినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాలుష్య స్థాయిలు పెరగడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు సోనియాగాంధీకి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా వైద్యులు గమనిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలోనూ సోనియాగాంధీ పలు ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

# తీవ్రం అవుతున్న పిచ్చికుక్కల బెడద

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించింది. సోమవారం ఒక్కరోజే 50మందిపై దాడిచేసి గాయపరిచింది. ఈ పిచ్చికుక్క దాడిలో నలుగురు చిన్నారులు, 20 మంది మహిళలు, 26 మంది పురుషులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భైంసా ప్రభుత్వ ఆస్పత్రిలో కుక్క కాటు బాధితులు భారీగా చేరారు. ఆస్పత్రి వైద్యులు తక్షణం మెడికల్ సహాయం అందిస్తున్నారు. పిచ్చి కుక్కలను పట్టుకోవడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి సరైన పరిష్కారం రాలేదని ఆవేదన చెందుతున్నారు. శునకాల దాడులతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని వాపోయారు. తమ ప్రాణాలను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పిచ్చి కుక్కల దాడులపై ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. శునకాల దాడులు ప్రతిరోజూ పెరిగిపోతున్నాయని చెబుతున్నారు. అధికారులు సకాలంలో స్పందించకపోతే తీవ్ర ఆందోళనలు చేపడతామని ప్రజలు హెచ్చరించారు. అధికారులు త్వరగా పిచ్చి కుక్కలను పట్టుకోవాలని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి

(మొదటి పేజీ తరువాయి)

నిలయంగా విరాజిల్లుతోందని వ్యాఖ్యానించారు కిషన్‌రెడ్డి. కాకతీయుల కాలంలో ఇతర రాజ్యాల నుంచి ఎదురయ్యే దండయాత్రల నుంచి రాజధానికి రక్షణ కల్పించటం కోసం ఒక ప్రణాళిక ప్రకారం 7 ప్రాకారాలతో వరంగల్ కోటను ఎంతో పకడ్బందీగా నిర్మించారని పేర్కొన్నారు. ఢిల్లీ సుల్తానులు, హైదరాబాద్ నవాబుల దాడులను ఎదుర్కొన్న కోటని అభివర్ణించారు. నేటికీ కాకతీయుల శౌర్య పరాక్రమాలకు ప్రతీకగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రతిరోజూ వేలాదిమంది పర్యాటకులు ఈ కోటను సందర్శించి కోటలో దాగి ఉన్న శిల్ప సంపద, నిర్మాణ నైపుణ్యం, వందలాది ఆలయాలు, వాటి నేపథ్యం, కోట ప్రాధాన్యం గురించి తెలుసుకుంటున్నారని వెల్లడించారు కిషన్‌రెడ్డి. పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు కేంద్రప్రభుత్వం ఇటీవలే సౌండ్, ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసిందని వివరించారు. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో ఉన్న వరంగల్ కోట పరిరక్షణకు, నిర్మాణాల పునరుద్ధరణకు కేంద్రం నిరంతరం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఈ వరంగల్ కోటకు చుట్టూ ఉన్న 7 ప్రాకారాల్లో ప్రస్తుతం 3 ప్రాకారాలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు కిషన్‌రెడ్డి. 3 ప్రాకారాలతో పాటు ఇతర ప్రాకారాలను కొంతమంది స్థానికులు ఆక్రమించి కోట భూముల్లో అనేక అక్రమ కట్టడాలు నిర్మించారని వెల్లడించారు. వరంగల్ కోట అధీనంలో ఉన్న ఒక స్మారక ప్రదేశమని, దీనికి సంబంధించిన భూములను ఆక్రమించడం, అందులో అక్రమంగా నిర్మాణాలను నిర్మించడం చట్టరీత్యానేరమని చెప్పుకొచ్చారు. వెంటనే ఆక్రమించిన భూములను ఖాళీ చేయాలని కోరుతూ అధికారులు ఆక్రమణదారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చారని ప్రస్తావించారు కిషన్‌రెడ్డి. దే విషయాన్ని తెలియజేస్తూ తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అధికారులు 04.11.2022న అలాగే, ఇటీవల 01.12.2025న వరంగల్ కలెక్టర్‌కి పలుమార్లు లేఖలు రాశానని గుర్తుచేశారు. తాను లేఖ రాసిన కోట భూములను పరిరక్షించటానికి వరంగల్ జిల్లా కలెక్టర్ ఎటువంటి చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

(మొదటి పేజీ తరువాయి)

ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.

# అశాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణను సరిచేస్తామని పొంగులేటి పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ తప్పిదాలతో ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు.. నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# సింగరేణిలో త్వరలో క్యాథ్ ల్యాబ్: భట్టి

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తాం. విశ్రాంత ఉద్యోగులు అక్కడ మందులు అందించేలా చర్యలు చేపడతాం అని భట్టి విక్రమార్క తెలిపారు.

# 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక అంశం పరిశీలిస్తూన్నామని అన్నారు. ఉబెర్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని.. త్వరలో ఏర్పాటు చేస్తుందని, కాగ్నిజెంట్ సంస్థ ద్వారా 5 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. పోచారం ఇన్ఫోసిస్ సంస్థ విస్తరణ ద్వారా 17 వేల మంది ఉపాధి, విప్రో సంస్థ విస్తరణ ద్వారా మరో 5 వేల మందికి ఉపాధి ఉంటుందని అన్నారు. 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. ఇప్పటికే 70 జిసిసిలు రాష్ట్రానికి వచ్చాయని.. సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ కంప్యూటింగ్ లో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే జినోమ్ వ్యాలీ నాలుగో దశ కూడా పూర్తయిందని, ఐటీ కంటే ఎక్కువగా ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని అన్నారు. ఏరోస్పేస్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# పేద మైనారిటీలకు రెండు కీలక పథకాలు పునఃప్రారంభం

**- ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ఉ రేవంత్ అన్న కా సహారా పథకాల ద్వారా భారీ ఆర్థిక సహాయం**












**కామారెడ్డి, జనవరి 06(డిడి9 వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షమ శాఖ మరియు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో పేద మైనారిటీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు 'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' మరియు 'రేవంత్ అన్న కా సహారా ఉ మిస్కినో కే లియే' పథకాలను తిరిగి ప్రారంభించినట్లు జిల్లా మైనారిటీల సంక్షమ శాఖ అధికారి్ . జయరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం కింద పేద మైనారిటీ మహిళలకు ముస్లింలు, బౌద్ధులు, పార్సీలు, సిక్కులు, జైనులు ఒక్కొక్కరికి రూ.50,000/- వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. అలాగే రేవంత్ అన్న కా సహారా ఉ మిస్కినో కే లియే పథకం కింద ఫకీర్లు, దుదేకులు మరియు పేద, బలహీన ముస్లింల అభివృద్ధి కోసం మోపెడ్, బైక్, ఈఉబైక్ కొనుగోలుకు గరిష్ఠంగా రూ.1,00,000/- వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు వెల్లడించారు. కామారెడ్డి జిల్లాలో అర్హత కలిగిన ఆసక్తిగల మైనారిటీ అభ్యర్థులు వెబ్‌సైట్‌లో తేదీ: 10.01.2026 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు ఆహార భద్రత కార్డు చిరునామా రుజువుగా తప్పనిసరిగా జతపరచాలని తెలిపారు. అభ్యర్థుల వయోపరిమితి 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. ఒక కుటుంబానికి ఒక్కరికి మాత్రమే ఈ ఆర్థిక సహాయం అందుతుందని, గత ఐదేళ్లుగా తెలంగాణ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి ఆర్థిక సహాయం పొందిన వారు అర్హులు కాదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకానికి దరఖాస్తు చేసుకునే మహిళలు తప్పనిసరిగా 5వ తరగతి ఉత్తీర్ణత లేదా అంతకన్నా ఎక్కువ విద్యార్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ రెండు పథకాలను అర్హులైన మైనారిటీ కుటుంబాలు సద్వినియోగం చేసుకుని తమ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని జిల్లా మైనారిటీల సంక్షమ శాఖ అధికారి్ . జయరాజ్ కోరారు.

# హామీలు అమలు చేయడంలో సర్కారు విఫలం : ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**భీమ్‌గల్, నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. మంగళవారం భీమ్‌గల్ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో బాల్కొండ నియోజకవర్గానికి చెందిన 429 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ నీరుగారుస్తోందని మండిపడ్డారు. రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, రెండేళ్లు గడుస్తున్నా ఆ ఊసే ఎత్తకపోవడం గమనార్హమన్నారు. మహిళలకు నెలకు రూ. 2,500 జీవన భృతి, రూ. 4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పుడు మొహం చాటేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సాక్షిగా తాము ప్రశ్నిస్తున్నా ప్రభుత్వం ఉలుకూ పలుకూ లేకుండా వ్యవహరిస్తోందని అయన ఆరోపించారు. పాత, కొత్త లబ్ధిదారులందరికీ తులం బంగారం ఇవ్వాల్సిందేనని, ఈ డిమాండ్ నెరవేరే వరకు క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. పాలకులు మహిళా లోకాన్ని వంచించడం తగదని, ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలోస్థానికప్రజాప్రతినిధులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బీర్కూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (పీఎం-శ్రీ) విద్యార్థుల హైదరాబాద్ విజ్ఞానఉవిహారయాత్ర

**బీర్కూర్,జనవరి 06(డిడి9 వార్త):** బీర్కూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (పీఎం-శ్రీ) నుండి 2025ఉ26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎక్స్పోజర్ సందర్శన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు హైదరాబాద్ నగరానికి విజ్ఞానఉవిహారయాత్రకు బయలుదేరారు. విద్యార్థుల్లో విజ్ఞానపరమైన అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా బీర్కూర్ గ్రామ సర్పంచ్ ధర్మతేజ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ, విటల్, దుంపల రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరాం, కాకయ్య, ప్రసాద్, లక్ష్మి, భరత్, దశరథ్, శ్రీనివాస్, విద్యాసాగర్, ఉదయ భాస్కర్, సోమేశ్వర్ తదితర ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు .హైదరాబాద్ పర్యటనలో భాగంగా విద్యార్థులు విజ్ఞాన కేంద్రాలు, చారిత్రక ప్రదేశాలు, సాంకేతిక విజ్ఞాన ప్రదర్శన కేంద్రాలు సందర్శించి తమ జ్ఞానాన్ని మరింతగా విస్తరించుకునే అవకాశం లభిస్తుందని ఉపాధ్యా యులు తెలిపారు. ఈ యాత్ర విద్యార్థుల భవిష్యత్ విద్యా జీవితానికి ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా




నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని గ్రామ పెద్దలు అభినందించారు.

# పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి, జనవరి 06(డిడి9 వార్త) :** నేడు జిల్లా మహిళా శిశు సంక్షమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఉ బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం భాగంగా, జిల్లా స్థాయి అధికారులు మరియు సిబ్బందికి పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం (ఞూూఎూఞ)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరై మాట్లాడుతూ, మహిళల రక్షణ, నివారణ, పరిష్కారం కోసం ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రతి కార్యాలయంలో ఇంటర్నల్ కమిటీ, లోకల్ కమిటీలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత జిల్లా అధికారులదేనని స్పష్టం చేశారు. మహిళలు లైంగిక వేధింపులకు గురైతే ఆన్‌లైన్ 'షీ-బాక్స' పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చని, ఇది పూర్తిగా గోప్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. అలాగే, ప్రతి కార్యాలయంలో కమిటీ సభ్యుల వివరాలు అందరికీ కనిపించేలా ప్రదర్శించాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవగాహన పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ సెక్రటరీ టి. నాగరాణి, అడిషనల్ కలెక్టర్ మధుమోహన్, డీడబ్ల్యూ ఓ ప్రమీల, డీఆర్డీఏ పీడీ, డీఎంహెచ్ఓ డాక్టర్ విద్య, ఎక్సైజ్ అధికారి హనుమంతు, లోకల్ కమిటీ సభ్యులు స్వర్ణలత, షబానా తదితరులు పాల్గొని మాట్లాడారు. పురుషులు, మహిళలు సమానంగా పని చేసే వాతావరణంలో మహిళలు గౌరవంగా, భద్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు వచ్చి తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు. సమస్య ఎదురైనప్పుడు ప్రతి మహిళ ధైర్యంగా షీ-బాక్స్ వినియోగించుకోవాలని, ఇది సురక్షతమైన, గోప్యమైన వేదిక అని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, సిడిపివోలు,సూపర్వైజర్లు, సిబ్బంది, ఐసిపిఎస్, సిహెచ్ఎల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునిసిపల్ ఎన్నికల ముసాయిదా ఓటర్ జాబితాపై జిల్లా స్థాయి సమావేశం





**కామారెడ్డి, జనవరి 06(డిడి9 వార్త) :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఐ.ఏ.ఎస్. అధ్యక్షతన మంగళవారం కామారెడ్డిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మునిసిపల్ ఎన్నికల ముసాయిదా ఓటర్ జాబితాపై ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితాలో ఉన్న లోపాలు, మార్పులుఉచేర్పులపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పలు సూచనలు చేశారు. వాటిని గమనించిన కలెక్టర్, ఎన్నికల సంఘం నిర్ణయించిన గడువులోపు అన్ని అభ్యంతరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), రాజస్వ మండల అధికారి కామారెడ్డి, తహసీల్దార్ కామారెడ్డి, పరిపాలన అధికారి కలెక్టర్ కార్యాలయం, మునిసిపల్ కమిషనర్లు కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుందతో పాటు సంబంధిత మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. మునిసిపల్ ఎన్నికలు పారదర్శకంగా, ప్రజాస్వామ్యపరంగా నిర్వహించేందుకు సక్రమమైన ఓటర్ జాబితా అత్యంత కీలకమని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు

# విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజా బాట




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** విద్యుత్ వినియోగదారులు, రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం విద్యుత్ ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టిందని బోధన్ ఏడీఈ్ .నాగేష్ కుమార్ తెలిపారు. మంగళవారం బోధన్ టౌన్-2 సెక్షన్ పరిధిలోని సాలూర, హుంసా గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వినియోగదారుల నుంచి వినతులు స్వీకరించి, పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఏడీఈ నాగేష్ కుమార్, ఏఈ కళ్యాణ్ మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. భద్రతా సూత్రాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి వారం మంగళ, గురు, శనివారాల్లో వివిధ గ్రామాల్లో ప్రజా బాట నిర్వహిస్తామని, రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. లూజ్ లైన్లు, వంగిన స్తంభాలు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ గద్దెల వంటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ అయితే డిపార్ట్‌మెంట్ వాహనంలోనే రిపేర్ చేయించి తిరిగి ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ సమస్యల కోసం 1912 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ఓంప్రకాష్, లైన్ ఇన్‌స్పెక్టర్ గంగకిషన్, ఏఎల్ఎంలు శాంతి ప్రకాష్, భరత్, గ్రామ సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.


# పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి : సీపీ సాయిచైతన్య ఆదేశం

**- వైట్ కాలర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి**

**నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** పోలీసు కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ పి. సాయిచైతన్య సమగ్ర సమీక్ష నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ సమావేశంలో ఏసీపీలు, సీఐలు, సంబంధిత అధికారులతో కేసుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. సీఎంఆర్ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని, సాక్ష్యధారాల సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని సీపీ ఆదేశించారు. కోర్టుల్లో ప్రాసిక్యూషన్‌ను బలోపేతం చేసి, నిందితులకు శిక్ష పడేలా చూడాలని స్పష్టం చేశారు. ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నగరంలో పెరుగుతున్న వైట్ కాలర్ నేరాలు, సైబర్ మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడ్స్‌పై సీపీ ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ఆదేశించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చూడటంతో పాటు ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని సీపీ సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి. హైవేలను కలిపే లింకు రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలి. ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లతో పాటు ఓవర్ స్పీడ్, మైనర్లు వాహనాలు నడపడంపై కఠినంగా వ్యవహరించాలి. రోడ్ల నిర్మాణ లోపాలను నేషనల్ హైవే, స్టేట్ హైవే అధికారుల సమన్వయంతో సరిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ జి. బస్వా రెడ్డి, ఏసీపీలు రాజ వెంకటరెడ్డి, శ్రీనివాస్, మస్తాన్ అలీ, వై. వెంకటేశ్వరరావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, సీసీఆర్బీ సీఐ రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# డ్రాఫ్ట్ ఓటర్ లిస్టుపై అభ్యంతరాలు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం




**కామారెడ్డి, జనవరి 06(డిడి9 వార్త) :** మునిసిపల్ ఎన్నికల కోసం జారీ చేసిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో నమోదైన లోపాలు, అభ్యంతరాలను పరిష్కరించవలసిందిగా మంగళవారం పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు సబ్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితాలో ఉన్న తప్పుడు నమోదు, మార్పులు చేర్పులపై తమ అభ్యంతరాలను వివరించారు. వాటిని స్వీకరించిన సబ్ కలెక్టర్, వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించబడుతుందని స్పష్టం చేశారు. మునిసిపల్ ఎన్నికలు పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు ఓటర్ జాబితా సవరణ ప్రక్రియకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు.

# కృషి పాఠశాల క్రీడాకారుల ప్రతిభ అభినందనీయం



**భీమ్‌గల్, నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** భీమ్‌గల్ ఎస్జీఎఫ్ మండల అర్బన్ పాఠశాలల క్రీడల్లో కృషి పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా నిలవడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పర్శ అనంత్ రావు పేర్కొన్నారు. మంగళవారం భీమ్‌గల్ కృషి పబ్లిక్ పాఠశాలలో క్రీడాకారులను విజేతలుగా తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయుల (పీఈటీల) అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడంలో పీఈటీల పాత్ర వెలకట్టలేనిదన్నారు. చరిత్ర కాలం నుండి సరైన శిక్షణ, గురువుల మార్గదర్శనం లేనిదే ఏ విజయమూ సాధ్యం కాదని గుర్తు చేశారు. పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో సాధించిన ఈ విజయం స్ఫూర్తితో.. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడల్లో పాఠశాలను అగ్రస్థానంలో నిలిపిన వ్యాయామ ఉపాధ్యాయులను వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుస్మిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుడుంబా తయారుదారునికి రూపాయలు 15వేలు, బెల్లం, పటిక అమ్ముతున్న వ్యక్తికీ రూపాయలు 50,000వేలు జరిమానా!


GOVERNMENT OF TELANGANA
ORIGINAL
STO : Boath
TREASURY/PAO Code: 0 1 0 2
Treasury Challan No : 6503807347
Major Head : 0 0 3 9 State Excise
Sub Major Head : 0 0
Minor Head : 1 5 0 Fines and Confiscations
Group Sub Head : 0 0
Sub Head : 0 1 Fines and Confiscations
Detailed Head : 0 0 0
Sub Detailed Head : 0 0 0
Non-Plan/Plan : N
Voted/Charged : V



**బజార్ హత్నూర్, జనవరి 06(డిడి9న్యూస్):-** ఇచ్చోడఎక్సయిజ్ పరిధిలో ని నేరడిగొండ మండలానికి చెందిన ముక్క శ్రీనివాస్ అనే బెల్లం వ్యాపారి పలుమార్లు బెల్లం, పటిక అమ్ముతూ పట్టుబడితే నేరడిగొండ తహసీల్దార్ దగ్గర బైండోవర్ చేయించామని ఎక్సయిజ్ అధికారి జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు. మంగళవారం రోజు కూడా మళ్ళీ ఆ వ్యాపారిఏమి పట్టించుకోకుండా బెల్లం,పటిక అమ్ముతూ పట్టుబడ్డాడు. గతం నుంచి గుణ పాఠం నేర్చుకోక బైండోవర్ ఉల్లంగిచినందున ముక్క శ్రీనివాస్ చాలాన్ రూపం లో రూపాయలు 50,000 వేలుకట్టించగా, ఇదే నేరడిగొండ మండలానికి చెందిన బోరిగాం గ్రామవాసి రాథోడ్ ఉత్తం గుడుంబా అమ్ముతూ పట్టు బడుతే ఆయనకు రూపాయలు. 15,000 వేలు జరిమానాలు విధిం చారు. సదరు వ్యక్తులతో చాలాన్ రూపంలో (50,000 ం 15,000 ) 65,000 రూపాయలు కట్టించినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ పేర్కొన్నారు. వ్యక్తులు ఎవరైనా బెల్లం , గుడుంబా ,అమ్మిన , కలిగి ఉన్న కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# మున్సిపాలిటీని కైవసం చేసుకోవడమే లక్ష్యం

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బోధన్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి పిలుపునిచ్చారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ఎంపీఆర్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దినేష్ కులాచారి మాట్లాడుతూ.. ప్రజలు మోదీ నాయకత్వాన్ని, కమలం గుర్తును కోరుకుంటున్నారని ధీమా వ్యక్తం చేశారు. పట్టణ నాయకులు, కార్యకర్తలు విభేదాలు పక్కన పెట్టి, సమన్వయంతో సమిష్టి కృషి చేయాలని సూచించారు. నిజామాబాద్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలతో పాటు, నిజామాబాద్ మేయర్ పీఠాన్ని కూడా బీజేపీ కైవసం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల




బరిలో నిలిచే అభ్యర్థులు ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లి పార్టీ బలాన్ని చాటాలని ఆదేశించారు. అనంతరం పట్టణ శాఖ నాయకులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్, ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ పిల్లి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, మాజీ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, ప్రధాన కార్యదర్శి మీర్జాపురం అరవింద్, సీనియర్ నాయకులు సింది విజయ్, హన్మండ్లు చారి, గుంత గంగాధర్, గాదె సందీప్, రవీందర్, గంగుల శ్రీకాంత్, బీజేవైఎం అధ్యక్షులు గౌతమ్ గౌడ్, దళిత మోర్చా అధ్యక్షుడు కృష్ణ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏశాల సూరి తదితరులు పాల్గొన్నారు.

# భోస్రామాజీఎంపీటీసీనీపరామర్శించిన ఎంపీ జీ నగేష్



**బజార్ హత్నూర్, జనవరి, 06(డిడి9వార్త):-** బజార్ హత్నూర్ మండలం లోని బోస్రా గ్రామానికి చెందిన ఎంపీటీసీ సొంటకేగజానంద్ తల్లీ కాశిబాయి మంగళవారరోజు మరణించారు. ఆ విషయం తెల్సినఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ భోస్రా గ్రామానికి వెళ్లి మాజీ ఎంపీటీసీ సొశీటకే గజానంధ్ తల్లి కాశీబాయికి పుష్పములు సమర్పించి నివాళులుఅర్పించారు. గజనంద్ ను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఎంపీ వెంట నాయకులు రాజేశ్వర్ రెడ్డి, నానం రమణ, కనపర్తి చంద్రకాంత్, పోరెడ్డి శ్రీనివాస్, భోజారెడ్డి, శంకర్,నవీన్, లింగన్న , సంజీవ్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత : ఎంవిఐ శ్రీనివాస్

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** ప్రస్తుత కాలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం బోధన్ పట్టణంలోని శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంవీఐ శ్రీనివాస్, అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ మణికంఠ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే రహదారి నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం




నుంచి తప్పించుకోవచ్చని వివరించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించి, భద్రతా సూత్రాలను పాటించాలని కోరారు. ట్రస్మా అధ్యక్షులు హరికృష్ణ మరియు పాఠశాల కరస్పాం డెంట్ గుర్రం సంతోష్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా భద్రతా నియమాలను వివరించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని, విద్యార్థులు చట్టం పట్ల గౌరవం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ పద్మాసింగ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంతెన కట్టి దశాబ్దం అయినా ఇంకా ఒక కొలిక్కి రాని రవాణా మార్గం





**బజార్ హత్నూర్, జనవరి 06(డిడి9న్యూస్):-** బజార్ హత్నూర్ మీదుగా రోజు ఇచ్చోడ ప్రధాన వ్యాపారకేంద్రానికి నిత్యం వేల సంఖ్యలో చిన్నా పెద్ద వాహనాలు రాకపోకలు సాగించే అంతర రహదారి పై ఉన్న వాగులపై ఒకప్పుడు లోలెవల్ వంతెనలుండి వర్షాలు పడే కాలంలోప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు. ప్రస్తుతం లోలెవల్ వంతెనల స్థానంలో హై లెవల్ వంతెనలు నిర్మాణంలుజరిగి దశాబ్దకాలం పూర్తి ఐనకానీ ఆ హై లెవల్ వంతెనలవద్ద వంతెనకు సమానస్తాయిరోడ్డును ఎత్తు చేయలేదు. ఇలాంటి పరిస్థితి ఇచ్చోడ సమీపంలోని అడేగామ(కే), గ్రామ పొలిమేర వద్ద ఉంది. గ్రామం మధ్యలో నుంచి ఈఆర్ ఒబి రోడ్డు ఉన్నందున ఆ గ్రామస్తుల ఇళ్ళు ఈ రోడ్డు విస్తరణ కింద నష్టపోవాల్సినపరిస్థితులు ఉన్నాయి. వారికి పునరావాసంతో పాటు నష్ట పరిహారం ఇస్తే తప్ప సమస్య కు పరిష్కారం లభించదు. ఈ వంతెన వద్ద ప్రమాదంలు జరిగేఅవకాశం ఎక్కువగా ఉన్నప్ప టికి సంబంధం గల అధికారులు శ్రద్ధ పెట్టడం లేదు. నాయ కులు కూడా కన్నెత్తి కూడా ఈ వైపు చూడటం లేదని పలు విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా ఆర్ ఒబి శాఖ ఈ వంతెన వద్ద పనులను పూర్తి చేయించాలని పలువురు కోరుతున్నారు.

# తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి కానుక - కీలక హామీ అమలు..!!

**హైదరాబాద్, జనవరి 06(డిడి9న్యూస్):-** తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి వేళ కీలక నిర్ణయం తీసుకుంది. అధికారంలోకి వచ్చిన తరువాత వరుసగా పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న హామీల అమలు పైన ఫోకస్ చేసింది. ఉద్యోగుల బకాయిలను ప్రతీ నెలా నిర్దేశించిన మొత్తంలో విడుదల చేస్తోంది. మహిళలకు ఆర్థికంగా చేదోడుగా నిలిచేందుకు ప్రభుత్వం కొత్త కార్యక్రమాలను సిద్ధం చేస్తోంది. అదే సమయం లో ప్రస్తుత పథకాల అర్హత ఉండీ.. లబ్దిదారులు కాలేకపోయిన వారికి మరో ఛాన్స్ ఇవ్వాలని తాజా గా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కీలక ప్రకటన చేసింది. దీని ద్వారా గతంలో ఇచ్చిన హామీ దిశగా కార్యాచరణ ప్రారంభించింది. తెలంగాణ ప్రభుత్వం సంక్షమ పథకాల అమలు విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మ పథకాలకు అర్హత ఉన్నా ఇప్పటికీ లబ్ది పొందినవారి కోసం మరో అవకాశం కల్పించాలని డిసైడ్ అయింది. అర్హత ఉన్న అందరికీ అవకాశం ఇవ్వాలని తాజాగా నిర్ణయం తీసుకుంది. అందు కోసం వీరి నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు కొత్తగా విధి విధానాలు ఖరారు చేసింది. ప్రతీ మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసుల్లో ప్రజా పాలన అధికారులను నియమించిన ప్రభుత్వం వీరి ద్వారా మీరు



పథకాలను దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించింది. దరఖాస్తులను అధికారులు పరిశీలించి మిమ్మల్ని ఆయా పథకాల లబ్దిదారుల జాబితాల్లో చేర్చనున్నారు. గతంలో కొంతమందికి రేషన్ కార్డులు లేకపోవడం, వివరాల్లో తప్పులు దొర్లడంతో పథకాలకు అర్హత సాధించలేకపోయిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. తమ ప్రభుత్వంలో లబ్దిదారులకు అందరికీ పథకాలు అందిస్తామని ఇచ్చిన హామీ అమలుకు కట్టుబడి ఉన్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా, ప్రభుత్వం ఈ తాజాగా కొత్త రేషన్ కార్డులను జారీ చేసింది. దీంతో కొత్తగా రేషన్ కార్డు వచ్చినవారు ప్రభుత్వ పథకాలకు అర్హత సాధించారు. దీంతో కొత్తగా రేషన్ కార్డు పొందినవారు ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఎంపీడీవో ఆఫీసులను సంప్రదించి దరఖాస్తు పెట్టుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఇక మున్సిపల్ వార్డుల్లో కూడా ప్రజా పాలన అధికారులను నియమిం చింది. వీరికి కూడా దరఖాస్తులను సమర్పించవచ్చని అధికారులు వెల్లడించారు. గతంలో దర ఖాస్తు చేసుకోనివారితో పాటు గతంలో తప్పుల వల్ల లబ్ది పొందనివారు ఇప్పుడు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. గృహలక్ష్మ, గ్యాస్ సబ్సిడీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందించే గృహలక్ష్మ పథకం కోసం ఆధార్, రేషన్ కార్డు, కరెంట్ బిల్లులను సమర్పించాలి. ఇక మహాలక్ష పథకం ద్వారా రూ. 500కే గ్యాస్ సిలిండర్ పొందాలంటే ఆధార్ కార్డు, రేషన్ కార్డు, గ్యాస్ పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. లబ్దిదారులకు నేరుగా అకౌంట్లో నిధులు జమ చేయనున్నారు.

# ఏబీవీపీ ప్రాంత హాస్టల్స్ ప్రముఖ్‌గా సూర్యకుమార్

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో ఈ నెల 3, 4, 5 తేదీలలో నిర్వహించిన ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలు విజయవంతంగా ముగిశాయి. ఈ మహాసభల వేదికగా ఎన్నుకున్న నూతన రాష్ట్ర కార్యవర్గంలో బోధన్‌కు చెందిన సీనియర్ నాయకులు ఇండ్ల సూర్యకుమార్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. ఏబీవీపీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉన్న సూర్యకుమార్‌ను తెలంగాణ ప్రాంత హాస్టల్స్ ప్రముఖ్‌గా నియమించినట్లు ప్రకటించారు. బోధన్ ప్రాంతానికి చెందిన నాయకుడికి రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యత దక్కడంపై ఏబీవీపీ జిల్లా ప్రముఖ్ తలాండే ఈశ్వర్ కుమార్, లక్ష్మణ్ చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. నగర అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, అట్లూరి శ్రీరామ్, నగర కార్యదర్శి అర్జున్ మరియు బోధన్ శాఖ కార్యకర్తలు సూర్యకుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందూరు విభాగం నుండి నూతన బాధ్యతలు చేపట్టిన వారందరూ విద్యార్థి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలపై పోరాటంలో సూర్యకుమార్ నియామకం మరింత బలాన్నిస్తుందని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బోధన్ లో భక్తిశ్రద్ధలతో సంకటహార చతుర్థి వేడుకలు



**బోధన్ , నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలో అంగారక సంకటహార చతుర్థి వేడుకలు మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని వినాయక ఆలయాలు భక్తుల రాకతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మంగళవారం కావడంతో ఈ పర్వదినానికి ప్రాముఖ్యత పెరగడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. నిజామాబాద్ బైపాస్‌లోని ప్రసిద్ధ బొర్రా గణపతి ఆలయంలో స్వామివారికి తెల్లవారుజాము నుంచే పంచామృత అభిషేకాలు, విశేష అర్చనలు నిర్వహించారు. భక్తులు బారులు



తీరి స్వామివారిని దర్శించుకున్నారు. రాకాసిపేట్‌లోని సంకట విమోచన గణపతి ఆలయంలో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు తమ కోరికలు నెరవేరాలని సంకటహార చతుర్థి వ్రతాలు, పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం వేళ ఆలయాల్లో భజనలు, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. చంద్ర దర్శనం అనంతరం భక్తులు తమ దీక్షలను విరమించారు. ఈ సందర్భంగా ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.

# శాంతినికేతన్ విద్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు



**కామారెడ్డి,జనవరి 06(డిడి9 వార్త):** జిల్లా రవాణా శాఖ మరియు న్యాయశాఖ ఆధ్వర్యంలో స్థానిక శాంతినికేతన్ విద్యాలయం పాఠశాలలో రోడ్డు భద్రత మరియు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత అధ్యక్షత వహించగా, రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జడ్జి టి. నాగరాణి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి సహాయం చేయడంలో ‹గోల్డెన్ అవర్› ప్రాముఖ్యత, అలాగే బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్‌లకు ప్రభుత్వం అందించే రక్షణ, ప్రోత్సాహకాలు గురించి విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా సహాయక మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్లు బి. స్నిగ్ధ, శ్రవణ్ విద్యార్థులను ఉద్దేశించి రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బి. స్నిగ్ధ విద్యార్థులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. అలాగే, తల్లిదండ్రులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే అలవాటు కలిగి ఉండేలా చేయడం కూడా పిల్లల బాధ్యతేనని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కూడ రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పిప్పిరిలోఎంపీ జీ. నగేష్ పరామర్శ





**బజార్ హత్నూర్,జనవరి, 06(డిడి న్యూస్):-** బజార్ హత్నూర్ మండలం లోని పిప్పిరిలో మంగళవారం రోజు చింతల లక్ష్మణ్ అనే రైతు మరణించారు. ఆయన మరణించిన విషయం తెల్సుకొన్న ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ బజార్ హత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామానికి వెళ్లి చింతల లక్ష్మణ్ మృతి చెందిన తీరు అడిగి తెల్సుకొని ఆ కుటుంబం ను ఓదార్చి ధైర్యంగా ఉండాలన్నారు. చింతల లక్ష్మణ్ ఎంపీ నగేష్ కు సన్నిహితులుగా ఉండేది. ఎంపీ వెంట నాయకులు రాజేశ్వర్ రెడ్డి, నానం రమణ, కనపర్తి చంద్రకాంత్, పిప్పిరి మాజీ ఎంపీటీసీ మురళి, నరేందర్ రావు, హనుమంత్ రెడ్డి, రాజిరెడ్డి, సంతోష్,రవితేజ,శ్యామ్ రావు, భూమారెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బాన్సువాడ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**- ఫిర్యాదుదారుల పట్ల గౌరవం, బాధ్యత తప్పనిసరి ఉ పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచనలు**

**- రోల్ కాల్, రికార్డులు, సీసీ ౣమెరాల పరిశీలన క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి**

**- ఆస్తి నేరాల నివారణకు ముందస్తు చర్యలు ఉ ప్రజల విశ్వాసం పెంపొందించడమే లక్ష్యం**

**- సిబ్బంది భవిష్యత్, కుటుంబ విలువలపై జిల్లా ఎస్పీ కీలక సూచనలు**











**బాన్సువాడ, జనవరి 06(డిడి9 వార్త):** మంగళవారం కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా రోల్ కాల్‌ను పరిశీలించి, సిబ్బంది హాజరు, క్రమశిక్షణ, సమయపాలనపై స్పష్టమైన సూచనలు చేశారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ సంవత్సరం వారి వ్యక్తిగత ఆశయాలు ఏమిటో అడిగి తెలుసుకుని, ఎట్టి పరిస్థితుల్లోనూ లోన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకోరాదని, అలాగే ఆన్‌లైన్ గేమ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ గేమ్స్ కారణంగా పలువురు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయని పేర్కొంటూ, ఇలాంటి వాటి జోలికి ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లొద్దని హెచ్చరించారు. అలాగే సిబ్బంది పిల్లలు ప్రస్తుతం ఏమి చేస్తున్నారో అడిగి తెలుసుకుని, వారి మంచి భవిష్యత్తుకు పునాది వేసే విధంగా మనం వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. విధి బాధ్యతల మధ్య సమయాన్ని కేటాయించి, సాధ్యమైనంతవరకు కుటుంబ సభ్యులతో, ముఖ్యంగా పిల్లలతో కలిసి భోజనం చేయాలని, కుటుంబానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి పోలీస్ సిబ్బంది శుభ్రమైన యూనిఫారం ధరించి వృత్తి గౌరవాన్ని కాపాడాలని ఆదేశించారు. తదుపరి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, రిసెప్షన్, రైటర్ రూమ్‌లను పరిశీలించి, స్టేషన్‌ను పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కేసుల నమోదు, రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ ౣమెరాలను పరిశీలించి, భద్రత మరింత బలపడేలా అవసరమైన ప్రాంతాల్లో అదనపు సీసీ ౣమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బాన్సువాడ పట్టణంలో ట్రాఫిక్ పరిస్థితిని, ట్రాఫిక్ పాయింట్లను జిల్లా ఎస్పీ పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా, గౌరవంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సిబ్బందికి సూచించారు. ప్రజల సమస్యలను మానవీయ కోణంతో అర్థం చేసుకుని, ఫిర్యాదులపై వేగంగా స్పందించి పరిష్కార దిశగా పనిచేయాలని తెలిపారు. ఈ సూచనలు సిబ్బందికి పూర్తిగా అర్థమయ్యాయా లేదా అనే విషయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇటీవల జిల్లాలో జరుగుతున్న ఆస్తి సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఇలాంటి దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎస్‌ఐలు మరియు సిబ్బందికి ఆదేశించారు. నిరంతర పెట్రోలింగ్, గస్తీ, అనుమానితులపై నిఘా ద్వారా నేర నియంత్రణ సాధించి, పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం మరింత పెంపొందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సంవత్సరం మీరు మీ లక్ష్యాలు, విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని జిల్లా ఎస్పీ తెలిపారు. గత సంవత్సరం శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిబద్ధతతో విధులు నిర్వహించిన ఫలితంగానే జిల్లాలో నేరాలు, దొంగతనాలు తగ్గించగలిగామని అన్నారు. ఈ విజయానికి కారణమైన మీ సమిష్టి కృషిని ప్రశంసిస్తూ, సిబ్బంది అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డీఎస్పీ విట్టల్ రెడ్డి, బాన్సువాడ టౌన్ సీఐ శ్రీధర్, బాన్సువాడ రూరల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్యతో పాటు సంబంధిత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మీటర్ రీడర్లకు స్వస్తి!



జలమండలిలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న మీటర్ రీడర్లను తొలగించేందుకు బోర్డు ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే టెండర్లు కూడా పిలవడంతో వచ్చేనెల నుంచే కొత్త సిబ్బంది అందుబాటులోకి రానున్నట్లు జలమండలి అధికారులు చెబుతున్నారు. నామమాత్రపు వేతనాలతో పదేండ్లకు పైగా జలమండలినే నమ్ముకుని ఉన్న 673 మంది భవితవ్యం అంధకారంలో పడనుంది. మీటర్ రీడర్లు చాలీచాలని వేతనాలతో నగరంలోని ప్రతి ఇంటికీ తిరిగి మంచినీటి బిల్లులు వసూలు చేస్తూ జలమండలి ఆర్థికంగా పురోగమించేందుకు తోడ్పడుతున్నారు. తక్కువ జీతాలతో ఎక్కువ ఆదాయాన్ని సమకూర్చుతున్న మీటర్ రీడర్లను ఎందుకు తొలగిస్తున్నారో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జలమండలి అధికారులు బోర్డులో ఉన్న ఇతర సమస్యలను పక్కనపెట్టి చిరుద్యోగులైన మీటర్ రీడర్లను ఇబ్బందులకు గురి చేయడమేంటనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శాశ్వత ఉద్యోగులు కాకపోయినా వారితో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వారిని తొలగించాలనుకోవడం కక్ష సాధింపుగా ఉన్నదని ఆరోపణలు వస్తున్నాయి. రెవెన్యూ విభాగాన్ని పర్యవేక్షస్తున్న ఈడీ పొదుపు పేరిట తక్కువ జీతానికే పనిచేస్తున్న మీటర్ రీడర్లను తొలగించడం వంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటున్నారనే చర్చ జలమండలిలో జరుగుతున్నది. తొలగింపు వెనుక ఈడీ!జలమండలిలో పనిచేస్తున్న మీటర్ రీడర్లను తొలగించాలనే నిర్ణయం ఈడీదేననే చర్చ జలమండలిలో జోరుగా పర్యవేక్షస్తున్న ఈడీ మయాంక్ మిట్టల్ ఖర్చులు తగ్గించే నెపంతో సిబ్బందిపై అకారణంగా కింది స్థాయి, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. చిన్న చిన్న కారణాలతో కింది స్థాయి అధికారులను వేధింపులకు గురి చేయడంతో పాటు తాత్కాలిక, పొరుగు సేవల ఉద్యోగులను ఎలా తొలగించాలనే నెపంతో మీటర్ రీడర్లను బలి చేస్తున్నారనే చర్చ జలమండలిలో జోరుగా సాగుతున్నది. ఈడీ మాయంక్ మిట్టల్ ఇప్పటికే అకారణంగా ఓ చిరుద్యోగిని విధుల్లోంచి తొలగించారని విశ్వసనీయ సమాచారం. రెవెన్యూ విభాగాన్ని తన గుప్పిట్లో పెట్టుకుని ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బోర్డుకు ఖర్చులు తగ్గించాలనే నెపంతో నియంతలా వ్యవహరిస్తూ చిరుద్యోగులు, సిబ్బందిని వేధింపులకు గురిచేస్తున్నారని తెలిసింది. ఈ వ్యవహారం జలమండలిలో తీవ్ర చర్చనీయాంశమైంది. మీటర్ రీడర్లను కూడా అందులో భాగంగానే తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఇన్‌సైడ్ టాక్.

# విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి ఉ లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్



**బాన్సువాడ,జనవరి 06(డిడి9 వార్త):** విద్యార్థులు తమ జీవితంలో ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యం సాధించే వరకు నిరంతరంగా కృషి చేయాలని లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ నాయకులు పిలుపునిచ్చారు. ఈరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ ఆధ్వర్యంలో కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 6వ, 7వ, 8వ తరగతుల విద్యార్థినిఉవిద్యార్థులకు “పోషకాహారం విలువలు ఉ ఆహారం వృధా వల్ల కలిగే నష్టాలు” అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మొదటి, రెండవ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, కృషితో ముందుకు సాగితే భవిష్యత్తులో గొప్ప విజయాలు సాధించగలరని తెలిపారు. సమాజాభివృద్ధే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ ప్రెసిడెంట్ సీతాలే రమేష్, జోనల్ ఇన్‌చార్జ్ కొత్తూరు సంతోష్ కుమార్, లయన్స్ సభ్యులు రషీద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న లత, ఉపాధ్యాయులు నాగరాజు, నరేంద్ర ప్రసాద్, వెంకటేష్, హాజీ, బాలరాజు పాల్గొని విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు.

# పెండింగ్ డీఏ లను వెంటనే చెల్లించాలి



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఐదు పెండింగ్ డీఏలను ఈ సంక్రాంతి పండుగ లోపు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బహుజన్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు స్వామి నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం బోధన్ పట్టణంలోని జేసీ హైస్కూల్‌లో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం చేతుల మీదుగా బీటీఎఫ్ మండల శాఖ వాల్, టేబుల్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామి నాయక్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం తగదన్నారు. పెండింగ్ డీఏలతో పాటు నూతన పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని కోరారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిబంధన నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం బీటీఎఫ్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. సాయిలు, బోధన్ మండల అధ్యక్షులు యాకూబ్ అలీ అన్సారి, ప్రధాన కార్యదర్శి గైని శ్రీకాంత్ పాల్గొన్నారు. వీరితో పాటు ఉపాధ్యాయులు ఎన్. సంజీవ్ కుమార్, శ్రీ కృష్ణ, శ్రీనివాస్, వెంకట్, కిషోర్, జ్యోతి, వనిత, వసుంధర, కామేశ్వరి, ప్రసన్న పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి : బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఓటర్ల మ్యాపింగ్, సంతాన చేర్పు (ప్రోజెనీ అడిషన్) ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం బోధన్ పట్టణంలో తహసీల్దార్, సీడీపీవో లతో కలిసి బూత్ లెవల్ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో మాట్లాడుతూ.. ఓటర్ల మ్యాపింగ్‌లో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, దీనిపై బీఎల్‌ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సంతాన చేర్పు శాతాన్ని పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నిర్ణీత కాలపరిమితిలో పనులు పూర్తి చేసేందుకు ప్రతి బీఎల్‌ఓకు రోజువారీ లక్ష్యాలను నిర్ధారించారు. తక్కువ పురోగతి నమోదైన ప్రాంతాల్లో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పనితీరును మెరుగుపరుచుకోవాలని హెచ్చరించారు. తహసీల్దార్, సీడీపీవో, బీఎల్‌ఓలు సమన్వయంతో పని చేసి అర్హులైన వారందరినీ జాబితాలోకి చేర్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సీడీపీవో, వివిధ వార్డుల బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి వారం రోజులు జైలు

**కమ్మర్ పల్లి , నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒక వ్యక్తికి కోర్టు ఏడు రోజుల జైలు శిక్ష విధించింది. కమ్మర్‌పల్లి ఎస్సై జి. అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బషీరాబాద్ గ్రామానికి చెందిన సక్కారం శంకర్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాడు. పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా శంకర్‌ను ఆపి బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించగా, మద్యం సేవించినట్లు నిర్ధారణ అయ్యింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు మంగళవారం అతడిని ఆర్మూర్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ భవ్యశ్రీ ఎదుట హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి, నిందితుడికి ఏడు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో నెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు తప్పవని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# అడవిలో పేకాట స్థావరంపై సీసీఎస్ దాడి

## - 11 మంది అరెస్టు



**నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. మంగళవారం సాయంత్రం నవీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్జాపూర్ శివారు అడవి ప్రాంతంలో కొనసాగుతున్న పేకాట స్థావరంపై క్రైమ్ కంబైన్డ్ స్క్వాడ్ బృందం మెరుపు దాడి నిర్వహించింది. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ అలీ పర్యవేక్షణలో ఈ దాడులు జరిగాయి. రహస్య సమాచారం అందుకున్న ఎస్సైలు గోవింద్, మహేష్ వారి సిబ్బంది అడవి ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 31,410 నగదుతో పాటు 10 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నవీపేట పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. జూద క్రీడలు, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# రవీంద్రభారతిలో బాచన్ పల్లి కళాకారుల సందడి



**భీమ్‌గల్, నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర స్థాయి సదస్సులో భీమ్‌గల్ మండలం బాచన్ పల్లికి చెందిన కళాకారులు మెరిశారు. మంగళవారం జరిగిన ఈ సదస్సులో గ్రామానికి చెందిన 15 మంది భజన బృందం సభ్యులు పాల్గొని తమ అద్భుత ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. తెలంగాణ ప్రాచీన కళలను, జానపదాలను కాపాడుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహించింది. ఇందులో భాగంగా బాచన్ పల్లి భజన బృందం ప్రదర్శించిన భజన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాష్ట్ర స్థాయి వేదికపై తమ గ్రామానికి చెందిన కళాకారులు ప్రదర్శన ఇచ్చి, బాచన్ పల్లి పేరును రాష్ట్ర రాజధానిలో మారుమోగించడం పట్ల గ్రామస్తులు గర్వపడుతున్నారు. రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొని గ్రామానికి గుర్తింపు తెచ్చిన 15 మంది భజన బృందం సభ్యులను గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఘనంగా అభినందించారు. గ్రామీణ కళాకారులను ఇలాగే ప్రోత్సహిస్తే మరిన్ని విజయాలు సాధిస్తారని వారు పేర్కొన్నారు.

# బీర్కూర్ పీహెచ్‌సీలో లైంగిక వేధింపుల ఆరోపణలు వైద్యాధికారిపై కేసు నమోదు



**బీర్కూర్, జనవరి 06(డిడి9 వార్త):** బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లైంగిక వేధింపులు జరిగినట్లు ఫార్మాసిస్ట్ చేసిన ఫిర్యాదుతో వైద్యాధికారి లింగాల నాగ గిరీష్ పై పోలీస్ కేసు నమోదు కావడం స్థానికంగా కలకలం సృష్టించింది.వివరాల్లోకి వెళ్తేబీర్కూర్ పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న ఓ ఫార్మాసిస్ట్, తనను వైద్యాధికారి లింగాల నాగ గిరీష్ లైంగికంగా వేధిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు బీర్కూర్ పోలీసులు కేసు నమోదు చేసి, వైద్యాధికారిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఇన్‌ఛార్జ్ డిప్యూటీ డీఎంహెచ్‌వో రోహిత్ కుమార్ వెంటనే బీర్కూర్ పీహెచ్‌సీకి చేరుకుని, వైద్య సిబ్బందితో సమావేశమై కేసు వివరాలపై విచారణ నిర్వహించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ ఘటనతో ఆరోగ్య శాఖ వర్గాల్లో ఆందోళన నెలకొనగా, బాధితురాలికి న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# చౌట్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ సందడి



**ˇమ్మర్ పల్లి , నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** ప్రభుత్వ పాఠశాలలు సైతం కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని కమ్మర్ పల్లి మండలంలోని చౌట్ పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల (గర్ల్స్) నిరూపిస్తోంది. మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పౌష్టికాహారం, సంప్రదాయ వంటకాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మహబూబ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ఆహార పదార్థాలను ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలలో కొత్తగా ప్రారంభించిన ప్రీ-ప్రైమరీ విభాగాన్ని సందర్శించారు. చదువుతో పాటు కల్చరల్ యాక్టివిటీస్, గేమ్స్ వంటి అంశాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరును అతిథులు కొనియాడారు. ఉప సర్పంచ్ సట్టా విశాల్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పెంట రమ మాట్లాడుతూ.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేల శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక చొరవ తీసుకుని పాఠశాల రూపురేఖలను మార్చడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలోని నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగాల్లో శిక్షణ ఇస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్, మారుతి, గంగా కిషన్ మరియు ఉపాధ్యాయినిలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ ప్రత్యేక దృష్టి



**కమ్మర్‌పల్లి, నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టిం ది. గత కొద్దిరోజులుగా కాలనీల్లోని మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, మట్టిని కార్మికులతో తొలగిస్తున్నారు. ఈ పనులను ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్ స్వయం గా పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు చెత్తను కాలువల్లో వేయకుండా, తడి-పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ ట్రాక్టరుకు అందించాలని కోరారు. కమ్మర్‌పల్లిని పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మెండోరా సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం



**నిజామాబాద్ జిల్లా జనవరి 06(డీడీ9 వార్త) :** మెండోరా మండల కేంద్రంలో ఐకేపీ మహిళా గ్రామ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ కుంట లక్ష్మ రమేష్ దంపతులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళా సంఘ సభ్యుల కోసం ప్రభుత్వం రూ.10 లక్షలతో నూతన భవనాన్ని మంజూరు చేసిందని, పాత భవన మరమ్మతుల కోసం మరో రూ.2 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. మహిళలు సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను కేవలం పొదుపుకే కాకుండా, ఆదాయం పెంచే అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీలు శ్రీనివాస్, నరేష్, గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మ, వీఓఏలు శిరీష, పుష్ప మరియు సభ్యులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఈ-చాలన్ విధింపు

- నేర నియంత్రణ, నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాల పాత్ర కీలకం
- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజల సహకారం అవసరం
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్









**కామారెడ్డి,జనవరి 06(డిడి9 వార్త):** జిల్లాలో ట్రాఫిక్ నిబంధనల అమలు మరింత పటిష్టంగా కొనసాగుతోందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ను సందర్శించి, అక్కడి నుండి సీసీ కెమెరాల సహాయంతో ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఈ-చాలన్లు ఎలా విధిస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలన్నింటినీ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడం జరిగిందన్నారు.ఈ వ్యవస్థ ద్వారా ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వాహనదారులను గుర్తించి ఈ-చాలన్ల ద్వారా జరిమానాలు విధిస్తున్నామని తెలిపారు.సీసీ కెమెరాలు కేవలం ట్రాఫిక్ నియంత్రణలోనే కాకుండా నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపులో కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎస్పీ పేర్కొన్నారు.ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదే విధంగా లైసెన్స్ లేకుండా, సక్రమమైన నంబర్ ప్లేట్ లేకుండా, నంబర్ ట్యాంపరింగ్ చేసిన వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.రోడ్డు ప్రమాదాలు, మరణాలు, క్షతగాత్రుల సంఖ్యను తగ్గించే చర్యల్లో భాగంగా జాతీయ రహదారి చీఎ-44 బిక్కనూర్ నుంచి దగ్గి అటవీ ప్రాంతం ఉ కామారెడ్డి జిల్లా పరిధిలో వేగ పరిమితిని 80 కిలోమీటర్లకు పరిమితం చేసినట్లు తెలిపారు. ఈ పరిమితిని మించితే తప్పనిసరిగా జరిమానాలు విధించబడతాయని స్పష్టం చేశారు.చివరగా ప్రతి వాహనదారుడు స్వచ్ఛందంగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ, వేగ పరిమితిని మించకుండా ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని కోరారు. ఇలా చేయడం ద్వారా తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడిన వారమవుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# గాలిపటాలతో మెట్రోకు అంతరాయం



**సిటీబ్యూరో :** గాలిపటాలతో మెట్రో సేవలకు అంతరాయం కలుగుతుండటంతో హెచ్ఎంఆర్ఎల్ ఆందోళన చెందుతున్నది. సంక్రాంతి సందర్భంగా ఎగురవేసే గాలిపటాల దారాలు.. ఓవర్ హెడ్ ఎలక్ట్రిక్ వైర్లకు చుట్టుకుని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తుంది. గతంలో దీంతోనే చాలా సార్లు మెట్రో సేవలకు అంతరాయం ఏర్పడిందని గుర్తించిన యంత్రాంగం.. ఈ పండుగ సందర్భంగా ప్రత్యేక ఆంక్షలకు సిద్ధమైంది.మెట్రో స్టేషన్లు, మెట్రో కారిడార్ ప్రాంగణాలకు సమీపంలో గాలిపటాలను ఎగరవేయడానికి నిషేధించింది. కాగా, వందలాది గాలిపటాలతో సందడి చేసే కైట్ ఫెస్టివల్.. మెట్రోకు ప్రాణ సంకటంగా మారింది. రెండు ప్రధాన స్టేషన్లకు సమీపంలో పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే ఈ వేడుకకు విదేశాల నుంచి భారీ గాలిపటాలతో నిర్వాహకులు పాల్గొంటారు. అయితే మెట్రో ఆంక్షల నేపథ్యంతో కైట్ ఫెస్టివల్ అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వందలాది గాలిపటాలను గాల్లోకి వచ్చే ఈ వేడుక పట్ల మెట్రో సంస్థ కూడా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదు. కాగా, కొత్తగా గాలిపటాలతో కలుగుతున్న ఇబ్బందులపై ఆంక్షలు విధించడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది.